# సెప్టెంబర్, 2016 - ఆయిల్ పామ్ సాగు పై సూచనలు

---

- ఆయిల్ పాం పాదు చుట్టూ నీరు మరియు పోషక పదార్ధాలను గ్రహించే పీచు వేర్లు ఉంటాయి. కావున పాదులలో కలుపు మొక్కలను తొలగించి శుభ్రంగా ఉంచాలి.

- ఆయిల్ పాంలో అంతర పంటగా పండించే పంట ఆయిల్ పాంకు అనుకూలంగా ఉండాలి. సూర్యరశ్మి,నీరు మరియు పోషక పదార్ధాల కొరకు ఆయిల్ పాంతో పోటీ పడకూడదు.

- ఆయిల్ పాంలో అంతర పంటలు పండించేటపుడు నీరు, ఎరువులు సిఫారసు మేరకు ఆయిల్ పాంకు మరియు అంతర పంటలకు తప్పనిసరిగా వేరువేరుగా అందించాలి.

- ఆయిల్ పాం మొక్క నాటిన తరువాత 3 సం||ల వరకు మగ, ఆడ పూగుత్తులను తీసివేయాలి(అబ్లేషన్). దీనితో మొక్క కాండం, వేరు బాగా ఎదిగి మొక్క ఏపుగా పెరుగుతుంది.